GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 283 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం 11.04.2025 | పేజీలు : 3

## పెట్టుబడుల సాధన ఫలితాలు క్షేత్రస్థాయిలో కనిపించాలి

-సీఎం చంద్రబాబు



**టీ మీడియా, ఏప్రిల్ 10, అమరావతీ బ్యూరో :** ఐటీ కంపెనీలకు నామమాత్రపు ధరకే భూకేటాయింపుల ప్రతిపాదనకు స్టేట్ ఇన్వెస్ట్?మెంట్ ప్రమోషన్ బోర్డు ఆమోదం తెలిపింది. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 5వ ఎస్ఐపీబీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో కొత్త పరిశ్రమల ఏర్పాటుపై భేటీలో చర్చించారు. ఒప్పందం చేసుకున్న ఇండ్రస్టీస్? ఉత్పత్తిని మొదలు పెడితేనే లక్ష్యాన్ని చేరుకున్నట్లని చంద్రబాబు పేర్కొన్నారు. అదేవిధంగా పెట్టుబడుల సాధన ఫలితాలు క్షేత్రస్థాయిలో కనిపించాలన్నారు. ఉద్యోగాలు పొందిన వారి వివరాలతో త్వరలో పోర్టల్ ఏర్పాటు చేయాలని చంద్రబాబు అధికారులకు సూచించారు. కొత్తగా రూ.31,167 కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపినట్లు చెప్పారు. వీటి వల్ల 32,633 ఉద్యోగాలు వస్తాయని వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల కాలంలో 5 సమావేశాలు మాత్రమే నిర్వహించారన్నారు. కూటమి ప్రభుత్వంలో 11 నెలల్లోనే 5 భేటీలు జరిపినట్లు తెలిపారు. మరోవైపు ఎస్ఐపీబీ ఆమోదించిన అంశాలపై ఈ నెల 16న జరిగే కేబినెట్ భేటీలో చర్చించనున్నారు.



# విద్యా విధానంలో అస్పష్టత

- ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ
- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



**టీ మీడియా,ఏప్రిల్ 10, హైదరాబాద్ బ్యూరో:** ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ స్కూల్ విధానంప్రవేశపెట్టాలన్న ఆలోచన చేస్తున్నామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రభుత్వ విద్యా విధానంలో ప్రాథమిక స్థాయిల్లోనే అస్పష్టత ఉన్నదని గమనించి, ఆలోచన చేసి ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విధానంప్రవేశపెట్టాలన్న ఆలోచన చేసినట్టు వివరించారు.

అత్యంత ప్రతిష్టాత్మకంగా గతేడాది శంకుస్థాపన చేసిన యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. హైదరాబాద్ మంచిరేవులలో ఏర్పాటు చేసిన పోలీస్ స్కూల్‌ను ప్రారంభించిన అనంతరం ముఖ్యమంత్రి గారు మాట్లాడారు.

విద్య, ఉద్యోగం, ఆరోగ్యం ప్రజా ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతలు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో ఉందని సంపూర్ణంగా విశ్వసిస్తున్నా. తరగతి గదులను బలంగా నిర్మించినప్పుడే ఈ దేశ భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుంది. ప్రజలు మాకిచ్చిన అధికారం ప్రజలకు ఉపయోగపడాలి. భవిష్యత్తు తరాలకు ఉపయోగపడాలి. యంగ్ ఇండియా మా బ్రాండ్. అందుకోసం ప్రభుత్వం అన్ని విధాలుగా పనిచేస్తుంది.ప్రభుత్వ బేసిక్ ఎడ్యుకేషన్‌లో విధానంలోనే చిన్న అస్పష్టత ఉన్నదని నిపుణులతో ఎడ్యుకేషన్ కమిషన్ వేశాం. నిపుణులతో చర్చించాం. ప్రభుత్వ బడుల్లో ప్రీస్కూల్ విధానం ప్రవేశపెట్టాలని ఆలోచన చేశాం. ప్రైవేటు స్కూళ్లల్లో ఎలాగైతే పిల్లలకు రవాణా సౌకర్యం ఉంటుందో అదే తరహాలో నిరుపేద కుటుంబాల పిల్లలకు ఉచితంగా రవాణా సదుపాయాలు కల్పించి వారికి ఉత్తమమైన ప్లే స్కూల్ విద్యను అందించాలని నిర్ణయించాం. రాష్ట్రంలో 29 వేల ప్రభుత్వ స్కూళ్లు ఉంటే, వాటిల్లో 18.50 లక్షల మంది పిల్లలు చదువుతున్నారు. ప్రైవేటులో 11,500 స్కూళ్లు ఉంటే వాటిల్లో 30 లక్షల మంది విద్యార్థులున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ క్వాలిఫికేషన్స్ ఉన్న వారు పని చేస్తున్నప్పటికీ విద్యార్థులు చేరడం లేదంటే మన విధానంలోనే లోపం ఎక్కడుందో ఆలోచన చేశాం. 5 సంవత్సరాల వయసు ఉంటేనే ప్రభుత్వ స్కూళ్లకు పంపాలన్న నిబంధన ఉంది. అదే ప్రైవేటు స్కూళ్లల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ అంటూ విధానం ఉండటంతో తల్లిదండ్రులు ప్రైవేటు స్కూళ్లల్లో చేర్పిస్తున్నారు. మూడేళ్లు ప్రైవేటు స్కూళ్లల్లో చదివించి ఒకటవ తరగతికి ప్రభుత్వ స్కూళ్లకు ఎవరూ మార్చడం లేదు. విధి నిర్వహణలో కాలం గడుపుతూ కుటుంబాలకు సమయం ఇవ్వలేక, పిల్లల చదువులపై సరైన దృష్టిని సారించలేక వారు ఎలా చదువుకుంటున్నారో తెలియక ఆందోళన పడుతున్న పోలీసు సిబ్బందికి యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఒక మంచి అవకాశం. హోంగార్డు నుంచి డీజీపీ స్థాయి అధికారి వరకు కాకీ డ్రెస్ వేసుకునే ప్రతి పోలీసుకు ఈ స్కూల్ అత్యంత ప్రాముఖ్యమైనది.పోలీసు సిబ్బంది ఆలోచన, వారిలోని ఆవేదనపై నాకు ఒక స్పష్టమైన అవగాహన ఉంది. గతంలో పాలించిన ముఖ్యమంత్రులకు ఒక్కో అంశంపై ఒక్కొక్కరు ప్రాధాన్యతగా ఒక బ్రాండ్‌ను క్రియేట్ చేసినట్టే యంగ్ ఇండియా అన్నది మా బ్రాండ్. పెద్ద పెద్ద సంస్థల భాగస్వామ్యంతో స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. ఇసు తో పాటు, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ అకాడమీ మొదలుపెట్టుకున్నాం. మాస్టర్స్ చేయడానికి వీలు కల్పించాలన్న ఉద్దేశంతో స్కిల్స్ యూనివర్సిటీలో డిగ్రీని కూడా ప్రవేశపెట్టాం. ఆ వర్సిటీలో మొదటి బ్యాచ్‌కు నూటికి నూరు శాతం ఉద్యోగాలు వచ్చాయి.ఇదే కాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ విషయంలో కూడా 58 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను చేపట్టాం.ఆర్మీ స్కూల్, సైనిక్ స్కూల్, డిఫెన్స్ అకాడమీ అంటూ రకరకాల బ్రాండింగ్‌తో గొప్ప గొప్ప స్కూళ్లు ఉన్నట్టుగానే సమాజంలో నిత్యం సేవలు అందిస్తున్న పోలీసు కుటుంబాల పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో పోలీసు స్కూలును ప్రారంభించాం.పోలీసు స్కూల్‌లో చదివామన్న ఒక బ్రాండ్‌ను క్రియేట్ చేసుకోవడానికి ఈ స్కూల్ ను తీర్చిదిద్దాలి. అందుకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుంది.ముఖ్యమంత్రిగా నేను మీతో ఉంటా. నిధులు,అనుమతులు ఏం కావాలన్నా ఇబ్బంది రాదని మాట ఇస్తున్నా. కేజీ నుంచి పీజీ వరకు మీ స్కూల్‌ను మీరు తీర్చిదిద్దుకోండి.హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న ఎన్నో కంపెనీలకు పోలీసులు రక్షణ కల్పిస్తూనే ఉన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ఆ సంస్థలు కొన్ని నిధులను అందించాల్సిన బాధ్యత ఉంది. పోలీస్ స్కూల్‌కు వంద కోట్లతో కార్పస్ ఫండ్ ఉండే విధంగా ఆలోచనలు చేయండి. అందుకు అవసరమైన సహకాన్ని ప్రభుత్వం అందిస్తుంది. తక్కువ సమయంలో మంచి క్యాంపస్‌ను తయారు చేసినందుకు అభినందనలు. పోలీసు కుటుంబాల పిల్లలు వీలైనంత మందిని ఇక్కడ చదివించుకోండి. వారికి ఇంకా మెరుగైన వసతులు ఏర్పాటు చేయడంపై ఆలోచన చేద్దాం. విద్య విషయంలో ఏమాత్రం రాజీ పడొద్దు. మీ పిల్లల్లో స్ఫూర్తిని నింపండి" అని ముఖ్యమంత్రి చెప్పారు.ఈ కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , లోక్‌సభ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి , ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, తెలంగాణ డీజీపీ జితేందర్ గారు, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్, యంగ్ ఇండియా పోలీస్ అకాడమీ, స్కూల్ ఇంచార్జ్ సీవీ ఆనంద్ గారు, గ్రేహౌండ్స్ అదనపు డీజీ స్టీఫెన్ రవీంద్ర గారు, ఇతర పోలీసు ఉన్నతాధికారులు, పోలీసు కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

# కంచె గచ్చిబౌలి భూములను పరిశీలించిన సాధికారక కమిటీ

## - నివేదిక సమర్పించిన రాష్ట్ర ప్రభుత్వం

**టి మీడియా ఏప్రిల్ 10,హైదరాబాద్ బ్యూరో :** వివాదం రేపిన కంచ గచ్చిబౌలిలోని భూములను సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన సాధికారక కమిటీ పరిశీలించింది. కమిటీ ఛైర్మన్ సిద్ధాంత దాస్, సభ్యులు సీపీ గోయల్, సునీల్ లిమాయే, చంద్రదత్ దాదాపు గంటపాటు 400 ఎకరాల స్థలంలో కలియ తిరిగి అక్కడి పరిస్థితులను రికార్డు చేశారు.హెచ్ సి యు విద్యార్థులతోనూ కమిటీ సమావేశమైంది. విద్యార్థులు కంచ గచ్చిబౌలి భూముల్లోని క్షేత్రస్థాయి పరిస్థితులను వివరిస్తూ రూపొందించిన నివేదికను కమిటీకి అందజేశారు.కంచ గచ్చిబౌలి భూముల పరిశీలన అనంతరం సుప్రీంకోర్టు సాధికారక కమిటీ ఛైర్మన్, సభ్యులు తాజ్? కృష్ణా హోటల్?కు వెళ్లారు. అక్కడ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, జీఏడీ ముఖ్య కార్యదర్శి రఘునందన్, సీఎంవో కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, డీజీపీ జితేందర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, జలమండలి ఎండీ, టీజీఐఐసీ ఎండీతో సమావేశమైంది. కంచ గచ్చిబౌలి భూములపై ప్రభుత్వ అధికారులతో కమిటీ చర్చించింది. అనంతరం కంచ గచ్చిబౌలి భూములపై కమిటీకి రాష్ట్ర ప్రభుత్వం నివేదిక సమర్పించింది. ఆ తర్వాత హెచ్ సి యు పాలకవర్గంతో సాధికారక కమిటీ ప్రత్యేక భేటీ అయింది. వరుస భేటీల అనంతరం సుప్రీంకోర్టు సాధికార కమిటీ పర్యటన ముగించుకుని ఢిల్లీ పయనమైంది.



**భూములపై హరీశ్‌రావు ప్రెస్‌మీట్**

కంచె గచ్చిబౌలిలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల నిబంధనలను ఉల్లంఘించి... కంచే చేను మేసినట్లు వేలాది చెట్లు కొట్టి వేసిందని, జంతువుల మరణానికి కారణమైందని బీఆర్?ఎస్? నేత హరీశ్ రావు సాధికారక కమిటీకి వివరించారు. సర్కార్ ఉల్లంఘనల తీరు, వాస్తవ అంశాలు అన్నింటినీ పార్టీ తరపున డాక్యుమెంట్లు వారికి సమర్పించారు.రాష్ట్రంలో ఎక్కడ ఒక్క చెట్టు కొట్టి వేయాలన్నా వాల్టా చట్టం, అటవీశాఖ కింద అనుమతి తప్పనిసరి అని, ఎలాంటి అనుమతులు లేకుండా 50 బుల్?డోజర్లు పెట్టి వేల చెట్ల కొట్టారని, జంతువుల ఆవాసాన్ని దెబ్బ తీశారని హరీశ్ రావు మీడియా ముందు ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేలాది చెట్లు కొట్టినా, జీవ విధ్వంసానికి పాల్పడినా కేసులు ఎందుకు నమోదు చేయడం లేదని ప్రశ్నించారు.మూడు జింకల చావుకు కారణమైన సీఎంపై చర్యలు తీసుకోరా అని ప్రశ్నించారు. హైదరాబాద్ నడిబొడ్డున 400 ఎకరాల్లో విధ్వంసం జరుగుతోంటే అటవీ శాఖ అధికారులు, పీసీసీఎఫ్ స్పందించలేదని ఆరోపించారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం రాష్ట్రంలో అటవీ లక్షణాలు కలిగిన అటవీయేతర భూములను గుర్తించేందుకు నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలని హరీశ్ రావు గుర్తు చేశారు.



# బిర్యానీతో మేపొద్దు ఉరి తీస్తే పండగే

## -అమెరికా నుంచి భారత్‌కు ఉగ్రవాది రాణా

టి మీడియా ఏప్రిల్ 10,న్యూఢిల్లీ : 2008 ముంబయి ఉగ్రదాడి సూత్రధారి తహవూర్? రాణాను ఎట్టకేలకు అమెరికా నుంచి భారత్‌కు తీసుకొచ్చారు. ఈ విషయం తెలుసుకొని ఎంతోమంది భారతీయులు ఆగ్రహంతో రగిలిపోతున్నారు. దేశ వాణిజ్య రాజధానిపై ఉగ్రదాడి జరగడానికి కారకుడైన తహవూర్?ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. జైలులో అతడికి ప్రత్యేక ఏర్పాట్లేవీ చేయొద్దని కోరుతున్నారు. వీలైనంత త్వరగా రాణాను ఉరితీయాలని వాదిస్తున్నారు. రాణాను అమెరికా నుంచి భారత్‌కు తీసుకురావడం అనేది మోదీ సర్కారు ఘన విజయమని అభినందిస్తున్నారు.

**బిర్యానీ, ప్రత్యేక సెల్ ఇవ్వొద్దు'**

ముంబయిపై ఉగ్రదాడి జరిగిన సమయంలో ఎంతోమంది ప్రాణాలను కాపాడిన టీ విక్రేత మహ్మద్ తౌఫిక్ (ఛోటూ చాయ్ వాలా) కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఉగ్రదాడికి మాస్టర్ మైండ్‌గా వ్యవహరించిన 64 ఏళ్ల తహవూర్? రాణాను భారత్‌కు తీసుకొచ్చి జైల్లో వేశాక, ప్రత్యేక వసతులేవీ కల్పించకూడదన్నారు. బిర్యానీ, ప్రత్యేక సెల్ వంటివేవీ రాణాకు ఇవ్వకూడదని తౌఫిక్ పేర్కొన్నారు. రాణా లాంటి నీచులకు ఉరే సరి అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రముఖ వార్తాసంస్థతో ఛోటూ చాయ్‌వాలా మాట్లాడుతూ ఉగ్రవాదులను ఎదుర్కోవడానికి దేశంలో కఠినమైన చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. "ముంబయి ఉగ్రదాడిలో ఎంతోమందిని చంపిన టెర్రరిస్ట్ అజ్మల్ కసబ్‌కు ఇచ్చినట్లుగా తహవూర్? రాణాకు జైలులో ప్రత్యేక సెల్ కానీ, బిర్యానీ కానీ ఇవ్వకూడదు. ఆ నీచుడికి అదనపు సౌకర్యాలేవీ కల్పించకూడదు. అందుకోసం రూ.కోట్లు ఖర్చు చేయకూడదు" అని భారత ప్రభుత్వాన్ని తౌఫిక్ కోరాడు.

**మరణశిక్ష విధిస్తే సంబరాలు చేసుకుంటా**

"ఉగ్రవాది తహవూర్ రాణాను భారత్‌కు తీసుకొస్తున్నారు అనేది పెద్ద శుభవార్త. అతడ్ని 15 రోజులు లేదా రెండు, మూడు నెలల్లోగా బహిరంగంగా ఉరితీయాలి. రాణాకు మరణశిక్ష విధిస్తే నేను సంబరాలు చేసుకుంటాను. అతడిని రక్షించేందుకు ఇతరులు ప్రయత్నించేలోగా.. ఉరితీసేయాలి. అలాంటి ఉగ్రవాదులను అంతం చేసేందుకు కఠిన చట్టాలు కావాలి. రాణాను భారతదేశానికి అప్పగించినందుకు అమెరికా ప్రభుత్వానికి, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు కృతజ్ఞతలు" అని మహ్మద్ తౌఫిక్ పేర్కొన్నారు. "ముంబై ఉగ్రదాడుల్లో చనిపోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తగిన సహాయం చేసింది. అయితే డబ్బులతో ఎవరి ప్రాణాలనూ తిరిగి తీసుకురాలేమని మనం గుర్తించాలి" అని ఆయన కామెంట్ చేశారు. తహవూర్? రాణాను న్యూదిల్లీలోని తిహార్ జైలులో అత్యంత భద్రత కలిగిన వార్డులో ఉంచుతారని అంటున్నారు. ఈ నేపథ్యంలో తౌఫిక్ సహా కోట్లాది మంది భారతీయుల వాదన ప్రాధాన్యాన్ని సంతరించుకుంది.

**ఉగ్రదాడి వేళ తౌఫిక్ ఏం చేశాడంటే**


2008 నవంబరు 26 నుంచి 29 వరకు ముంబయి ఉగ్రదాడి జరిగినప్పుడు దక్షిణ ముంబయిలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్‌లో తౌఫిక్ టీ స్టాల్ నడుపుతున్నాడు. ఉగ్రవాదులు ఎంతోమంది అమాయకులను చంపుతుండగా తౌఫిక్ కళ్లారా చూశాడు. దీనిపై అతడు పెద్ద సంఖ్యలో ప్రజలను అప్రమత్తం చేశాడు. ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్‌లో ఉగ్రవాదుల నుంచి తప్పించుకునేలా ఎంతోమందిని సరైన వైపుగా తీసుకెళ్లాడు. ఈ దాడిలో గాయపడిన వారిలో చాలా మందిని ఆస్పత్రికి తరలించాడు.

**బిర్యానీ అడగడం కల్పితమే : పబ్లిక్ ప్రాసిక్యూటర్**

"జైలులో ఉండగా కసబ్ బిర్యానీ అడిగాడు అనేది కల్పిత అంశం మాత్రమే. అతడు ఎన్నడూ బిర్యానీ అడగలేదు. ప్రభుత్వమూ బిర్యానీ ఇవ్వలేదు. అప్పట్లో కసబ్‌కు అనుకూలంగా ఏర్పడిన ఉద్వేగభరితమైన వాతావరణాన్ని భగ్నం చేసేందుకు, నేనే దాన్ని కల్పించి కేసు విచారణలో చెప్పాను" అని ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా వ్యవహరించిన ఉజ్వల్ నికమ్ 2015లో వెల్లడించారు. కాగా, 2012లో పూణేలో ఉన్న ఎరవాడ జైలులో కసబ్‌ను ఉరితీశారు.

# ఐదు అడుగులు తగ్గితే ఎమర్జెన్సీ

## నాగార్జున సాగర్, శ్రీశైలం జలాశయాల్లో నీటిమట్టం



**టి మీడియా ఏప్రిల్ 10,నాగార్జున సాగర్ :** వేసవి తీవ్రత పెరుగుతున్న వేళ రెండు ఉమ్మడి జలాశయాల్లో నీటిమట్టం గణనీయంగా తగ్గుతోంది. నాగార్జున సాగర్?లో నీరు కనీస వినియోగ మట్టానికి చేరుకుంటోంది. మరో ఐదు అడుగుల మేర దిగువకు వెళ్తే హైదరాబాద్ జలమండలి అత్యవసర పంపింగ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత ఏడాది ఉన్న స్థితితో పోలిస్తే మాత్రం ప్రస్తుత పరిస్థితి కాస్తా మెరుగ్గానే ఉంది.

**జలాశయాల్లో క్రమంగా తగ్గుతున్న నీరు**

ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. ఏప్రిల్ నెల మొదటి వారంలోనే ఉష్ణోగ్రతలు బాగానే నమోదవుతున్నాయి. అటు జలాశయాల్లోనూ నీరు క్రమంగా తగ్గుతోంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఉమ్మడిగా ఉన్న రెండు కీలక జలాశయాల్లో నీటి నిల్వలు బాగా పడిపోయాయి. ఈ ఏడాది జలాశయాల్లోకి వరద బాగానే వచ్చినప్పటికీ ప్రణాళికాలేమితో నిల్వలు తగ్గిపోయాయి.శ్రీశైలం ప్రాజెక్టుకు ఈ ఏడాది 1605 టీఎంసీల ఇన్ ఫ్లో వచ్చింది. ప్రాజెక్టు పూర్తి నిల్వ సామర్థ్యం 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం కేవలం 39 టీఎంసీలు మాత్రమే మిగిలాయి. నిరుడు ఇదే సమయానికి శ్రీశైలంలో 34 టీఎంసీల నీరు ఉంది. ఇక నాగార్జున సాగర్?కు ఈ ఏడాది 1246 టీఎంసీల ఇన్ ఫ్లో వచ్చింది. సాగర్ పూర్తి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతం 141 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. నిరుడు ఇదే సమయానికి సాగర్లో 133 టీఎంసీల నీరు అందుబాటులో ఉంది. శ్రీశైలంలో నీటిమట్టం 818 అడుగులకు, నాగార్జున సాగర్ లో 515 అడుగులకు చేరుకుంది. శ్రీశైలం ఇప్పటికే కనీస వినియోగ మట్టానికి దిగువకు వెళ్లగా సాగర్?లో కూడా ఆ పరిస్థితి సమీపించింది.రోజుకు 13 వేల క్యూసెక్కుల నీరు విడుదల : నాగార్జున సాగర్ కనీస నీటి వినియోగ మట్టం 510 అడుగులు. ప్రస్తుతం అన్ని రకాలుగా రోజుకు సగటున 13 వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. దీంతో కనీస నీటి వినియోగ మట్టానికి మరి కొద్ది రోజుల్లో చేరుకోనుంది. అప్పుడు హైదరాబాద్ జలమండలి అత్యవసర పంపింగ్ చేపట్టాల్సి ఉంటుంది. ఆ దిశగా ఇప్పటికే రంగం సిద్ధమవుతోంది. ఇప్పటికీ కూడా సాగర్ నుంచి రెండు రాష్ట్రాలు కొంత మేర సాగునీటి కోసం నీటిని తీసుకుంటున్నాయి. చివరి దశలో ఉన్న పంటల కోసం నీటిని తీసుకుంటున్నారు. రెండు ఉమ్మడి జలాశయాల్లో నీటి పరిస్థితి గురించి కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ఎప్పటికప్పుడు ఆరా తీస్తోంది. అవసరాన్ని బట్టి రెండు రాష్ట్రాలకు సూచనలు చేసే అవకాశం కనిపిస్తోంది.

**డిపిడిపిలోని సెక్షన్ 44(3) -సమాచార హక్కు చట్టం నిర్వీర్యం** 2లో..

# ఒంటిమిట్ట సీతారాముల కల్యాణం

## 60 వేల మంది వీక్షించేలా ఏర్పాట్లు



**టీ మీడియా, ఏప్రిల్ 10, అమరావతీ బ్యూరో:** ఒంటిమిట్టలో శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఐదో రోజు వైభవంగా జరిగాయి. మోహినీ అలంకారంలోఉన్న రాములవారు మాఢ వీధుల్లో విహరిస్తూ జగన్మోహనాకారుడిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. వాహన సేవలో పాల్గొన్న భక్తులు పరవశానికి లోనయ్యారు. కర్పూర హారతులతో స్వామివారిని ప్రార్థించారు. మరోవైపు బ్రహ్మోత్సవాల్లో భాగంగా టీటీడీ ఏర్పాటు చేసిన రామాయణ కళాకృతుల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంటోంది. రాఘవుడు జన్మించినప్పటి నుంచి శ్రీరామ పట్టాభిషేకం వరకు ఉన్న ప్రధాన ఘట్టాలను అందంగా కళాకృతుల రూపంలో తీర్చిదిద్దారు. జానకిరాముల స్వయంవరం, సీతాపహరణ, రామసేతు నిర్మాణం, రావణాసురుడిని సంహరించడం వంటివి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. కోదండరామస్వామి ఆలయం పక్కనే ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను చూసేందుకు జనం పెద్దఎత్తున తరలివస్తున్నారు. ఒంటిమిట్ట రామాలయంలో శుక్రవారం జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణానికి సంబంధించిన ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. దీనిపై టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తిరుమలలో సమీక్ష నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు ప్రభుత్వం తరఫున సీఎం చంద్రబాబు పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. కల్యాణ వేదిక ప్రాంగణంలోని 147 గ్యాలరీల్లో 60,000ల మంది వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. ప్రతి గ్యాలరీలో పోలీసులు, పారామెడికల్, శ్రీవారి సేవలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. కల్యాణ వేదిక వద్ద తలంబ్రాల పంపిణీకి తొలిసారిగా 28 కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. భక్తులకు తలంబ్రాలు, కంకణం, లడ్డూ, అన్నప్రసాదాలు అందించనున్నారు.

అలాగే కాలినడకన వచ్చే భక్తుల కోసం 11 ప్రాంతాల్లో షెడ్లు ఏర్పాటు చేసినట్లు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. అదేవిధంగా షెడ్ల వద్ద చలివేంద్రం, పానకం, మజ్జిగ, కూలర్లు ఉండేలా చూస్తున్నామని తెలిపారు. ఆలయ సమీపంలో క్యూలైన్లలో వెళ్లే భక్తుల కోసం జర్మన్ షెడ్లు ఏర్పాటు చేశామన్నారు. సీతారాముల కల్యాణోత్సవం వీక్షించేలా 23 ఎల్ఈడీ స్క్రీన్లు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. 2,500 మంది పోలీసులు, 400 మంది టీటీడీ విజిలెన్స్ సిబ్బందితో భద్రత కల్పిస్తున్నామని చెప్పారు. ఆలయ పరిసరాల్లో 7 డ్రోన్లు, 130 సీసీ కెమెరాలతో పర్యవేక్షిస్తామని బీఆర్ నాయుడు వెల్లడించారు.

# దొంగల ముఠాను పట్టుకున్న పోలీసులు

## డి ఎస్పీ వెంకటేశ్వర రావు



**టీ మీడియా, ఏప్రిల్ 10, వనపర్తి బ్యూరో :** బంగారు కొనుగోలు చేయాలని దుకాణానికి వచ్చి బంగారు బిస్కెట్ దొంగతనానికి పాల్పడిన సంఘటన వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణంలోటౌన్ లో శ్రీ శివహనుమాన్ అనే జ్వెలేరి షాప్ కలదు. 3 ఏప్రిల్ నాడు ఉదయం 10 గంటల సమయంలో పిర్యాది ఇప్పటిలాగే తన జువెలరీ షాపు తెరిచి మహబూబ్ నగర్ లో పని ఉండగా తన గుమాస్తా అయిన మహేందర్ మరియు రవి లకు షాపు. చూసుకోమని బాధ్యతలు అప్పగించి వెళ్ళినాడు, పిర్యాది షాప్ నుండి వెళ్ళే సమయంలో గోల్డ్ బిస్కెట్ బరువు దాదాపు 60.159 గ్రాములు గలదానిని పిర్యాది కూర్చునే చోట కౌంటర్లో పెట్టి, లాంగ్ చైన్ పుస్తెలతాడు చేయడానకి వర్కర్ కి ఇవ్వమని చెప్పి వెళ్ళినాడు, సిర్యాది మహబూబ్ నగర్ లో ఉండగా పిర్యాది యొక్క గుమస్తా మచ్చేందర్ తనకు ఫోన్ చేసి కౌంటర్లో ఉన్న బంగారు బిస్కెట్ కనిపించడం లేదని చెప్పగా వెంటనే పిర్యాది షాప్ కి వచ్చి షాపులో ఉన్న సీసీ కెమెరాలు చూడగా ఉదయం దాదాపు 11:15 నిమిషాలకు ముగ్గురు ఆడవాళ్లు మరియు ముగ్గురు చిన్నపిల్లలతో కలిసి తన షాపు దగ్గరికి వచ్చి షాపులో గుమస్తాతో బేరమాడుతున్నట్లు నటించి అందులో నుండి ఒక అమ్మాయి వయసు దాదాపు 12.సంవత్సరాలు షాపు కౌంటర్లో నుండి గోల్డ్ బిస్కెట్ దొంగిలిం చినట్లుగా స్పష్టంగా కని పించినది, అట్టి దొంగలు కస్టమర్లు గా నటించి పిర్యాది షాప్ లో నుండి బంగారు బిస్కెట్ దొంగిలిం చుకొని పారిపోవడం జరిగింది. 10 వ న నిందితులలో ఏడుగురిని అదుపులోకి తీసుకొని, ప్రశ్నించగా, నిందితులు న నేరమును ఒప్పుకున్నారు. నంద కిషోర్ పవార్ , రోహిత్ మచ్చీంద్ర దుకాలే, ఆకాష్ అన్ కుష్ , సోనాలి అంకుష్ ,నిర్మల భాయి కాలే భర్త ,మైనర్ బాలిక ,మహారాష్ట్రకు చెందిన వారు. పోలీసు అధికారులు, సిబ్బందిని కొత్తకోట సీఐ, రాంబాబు,కొత్తకోట ఎస్సై, ఆనందు, సిసిఎస్ ఎస్సై, రామరాజు, కానిస్టేబుళ్లు, మురళి, యుగంధర్ గౌడ్, సత్యనారాయణ,మహిళ కానిస్టేబుల్, ప్రవళిక, డి ఎస్పీ అభినందించి నగదు రివార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావుసీఐ, రాంబాబు,ఎస్సై, ఆనందు, సిసిఎస్ ఎస్సై, రామరాజు పోలీస్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

### బిజెపి పట్టణ మాజీ అధ్యక్షులు బచ్చురాము



**టీ మీడియా, ఏప్రిల్ 10, వనపర్తి బ్యూరో :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సంవత్సర కాలంలో ఎనుముల రేవంత్ రెడ్డి మాటలు విన్న ప్రజలు ఓట్లు వేసి గెలిపించారు. సంవత్సరం నర కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు అందరూ ముఖ్యమంత్రి పాలనను చూసిన ప్రజలు మండిపడుతున్నారం. మహిళలు ముఖ్యమంత్రి పాలనను చూసి చాలా బాధ పడుతున్నారు. పాలనను చూసిన ప్రజలు ముఖ్యమంత్రికి ఎప్పుడు పిండం పెట్టాలని ఎదురుచూస్తున్నారు. నోట్ల కేసులో దొరికిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యొక్క పరిపాలన రోజురోజుకు దిగజారి పోతుందన్నారు. దమ్ముంటే ప్రజాక్షేత్రంలోకి రావాలని బిజెపి మాజీ పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము పిలుపునిచ్చారు. వనపర్తిలో చదువుకున్న నీవు హంగులు ఆర్భాటాలతోనో కోట్ల రూపాయలతో వనపర్తిలో ఎన్నో శంకుస్థాపనలు చేసినావు కానీ వనపర్తి క్షేత్రంలో పాలిటెక్నిక్ కళాశాలకు సున్నమేపియలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది.. నీవు ఏ విధంగా ముఖ్యమంత్రి అయినవో ప్రజలకు అందరికీ తెలుసు ఇంతవరకు రేషన్ కార్డు ఊసే లేదు రైతు బీమా లేదు ఉచిత సిలిండర్ లేదు ఉచిత కరెంటు లేదు ఇచ్చిన ఒక్క బస్సు ప్రయాణం మహిళలకు నరకయాతన అనుభ విస్తున్నారు. ముఖ్యమంత్రి బిడ్డ ఖబర్దార్ రాబోయే కాలంలో ప్రజలు పెద్ద ఎత్తున నీకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు.



## ఘనంగా శ్రీ మహావీర్ జయంతి

**టీ మీడియా, ఏప్రిల్ 10, వనపర్తి బ్యూరో :** వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశానుసారం శ్రీ మహావీర్ జయంతి సందర్భంగా వారి జయంతిని పురస్కరించుకుని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వనపర్తి నియోజకవర్గం లక్కాకుల సతీష్ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్,మాజీ కౌన్సిలర్ బి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ కలిసి శ్రీ మహావీర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. శ్రీ మహావీరుడు 36వ ఏటా సన్యాసాన్ని స్వీకరించిన వర్ధమానుడు 12 ఏళ్ల పాటు తపస్సు చేసిన మహావీరుడిగా జైనమత ప్రచారకుడయ్యాడు అప్పటికే జైన మతానికి 23 మంది తీర్థంకారులుగా ఉన్నప్పటికీ మహావీరుడు బాధ్యతలు చేపట్టిన తర్వాతే ఆ మతానికి సంబంధించిన వివరాలు వెలుగు చూశాయి 32 ఏళ్ల పాటు అహింస ధర్మంతో మాట ప్రచారం జరిపిన మహావీరుడు వర్ధమాన మహావీరుని చల్లని దీవెనలతో మీ జీవితం శాంతి సౌఖ్యాలతో ప్రకాశించాలని కోరుకుంటూ మహావీర్ జయంతి శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సోషల్ మీడియా, యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ ఐ ఎన్ టి యు సి, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.



## వర్షాలకు తడిసిన ధాన్యం

**టీ మీడియా ,ఏప్రిల్ 10, దేవరకద్ర :** దేవరకద్ర మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో సాయంత్రం పడ్డ వర్షాలకు తడిసి ముద్దయిన వరి ధాన్యం. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వరి కొనుగోలు కేంద్రాలను పలు గ్రామాలలో రోజు వారి కేంద్రాలను ప్రారంభిస్తున్నారు. కానీ మండల కేంద్రంలో ఇంతవరకు వరి ధాన్యం కొనుగోలు చేసేవారు లేరు. దీంతో రైతులు తడిసి ముద్దయిన ధాన్యాన్ని చూసి కంటతడి పెడుతున్నారు. ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కూడా తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి



**టీ మీడియా,ఏప్రిల్ 10,గోదావరిఖని :** సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని మల్లు స్వరాజ్యం కాలనీలో ఖాళీ సిలిండర్ తో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. పట్టణ కార్యదర్శి ఎ.మహేశ్వరి అధ్యక్షత వహించగా వేల్పుల కుమారస్వామి హాజరై మాట్లాడుతు.. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను అనేకసార్లు పెంచారని అన్నారు. ఇప్పటికే దేశంలోని ప్రజలు పెరిగిన ధరలతో సతమత మవుతుంటే వాటిని నియంత్రించాల్సిన కేంద్ర ప్రభుత్వం మరిన్ని ఆర్థిక బారాలు మోపుతుందని అన్నారు. మూలిగే నక్క మీద తాటిపండు పడ్డ చందంగా ఉందని అన్నారు. ప్రతి వస్తువు జి.ఎస్.టి.లో కలిపిన మోడీ ప్రభుత్వం పెట్రోల్,డీజిల్,గ్యాస్ లను ఎందుకు కలుపలేదని అన్నారు. ఎందుకంటే చమురు కంపెనీల యజమానులు మోడీకి దోస్తులు కాబట్టే వీటిని జి.ఎస్.టి.పరిధిలోకి తీసుకు రాలేదని అన్నారు. ఒకవేళ అలా చేస్తే మోడీ దోస్తులకు లాభాలు రావని గ్రహించి వారికి లాభాలు వచ్చే విధంగా మోడీ వ్యవహరిస్తున్నారని అన్నారు. దేశంలో ఉన్న సంపదను పెట్టుబడి దారులకు,కార్పొరేట్ వ్యక్తులకు అప్పచెప్పడంతో పాటు దేశ ప్రజలపై ఆర్థిక బా మోపుతున్నారని అన్నారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని లేని పక్షంలో భవిష్యత్తులో మరిన్ని ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మేదరి సారయ్య, రాజమౌళి, సృజన, స్వప్న, సరిత, రజిత, సులోచన, ఓదెలు,సుగుణ,స్వరూప,ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ, రజతోత్సవ సభ

### -దిశానిర్దేశం మాజీ ఎమ్మెల్యే



**టీ మీడియా ,ఏప్రిల్ 10 ,దేవరకద్ర :** భూత్ పూర్ మండలం అన్నాసాగర్ గ్రామం లో దేవరకద్ర నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం లో చలో వరంగల్ పోస్టర్ ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే ఆల, పాల్గొన్న ఎనిమిది మండలాల బీ ఆర్ ఎస్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు. దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం లో వున్నాం, అధికారం లో తెలంగాణ అభివృద్ధి చేశాం,ఇప్పుడు ప్రతిపక్షం లో ప్రజల కోసం పనిచేస్తున్నాం. పార్టీ ఇరవై ఐదవ వసంతం లోకి అడుగు పెట్టడం గొప్ప అనుభూతి,కార్యకర్తలకు ఇది అరుదైన సందర్భం. అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడైనా తెలంగాణ కోసమే పని చేసాం. దేవరకద్ర నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్దాం. వరంగల్ సభను విజయవంతం చేద్దాం అని మాజీ ఎమ్మెల్యే అన్నారు.

## జర్నలిస్టులపై కేసులను ఎత్తివేయాలి

### -కృష్ణారెడ్డి డిజెఫ్ జాతీయ అధ్యక్షులు




**టీ మీడియా,ఏప్రిల్ 10, పెద్దపల్లి :** పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట గురువారం డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల హక్కుల సాధన కొరకు ఒకరోజు రిలే దీక్ష ఏర్పాటు చేయడం జరిగింది. అని పెద్దపెల్లి జిల్లా డీజేఎఫ్ అధ్యక్షులు కల్లెపెల్లి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి,రాష్ట్ర అధ్యక్షులు మోటపలుకుల వెంకట్ హాజరై మాట్లాడుతూ... జర్నలిస్టుల పైన పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని,వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని,అక్రిడేషన్ తో సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఫలాల అందించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పై తమకు నమ్మకం ఉందని ప్రతి జర్నలిస్టుకి న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని,వార్తలు రాసిన జర్నలిస్టుల పైన అక్రమ కేసులు పెట్టడం సరికాదని అన్నారు. ఒకరోజు రిలే దీక్ష కార్యక్రమం అనంతరం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు వినతిపత్రం అందజేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి సబ్బితం లక్ష్మణ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోల శ్రీనివాస్,రాష్ట్ర కార్యదర్శి దేవి రాజలింగు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పిల్లి రాజమౌళి,పెద్దపల్లి జిల్లా కమిటీ,రామగుండం నియోజకవర్గం ప్రెస్ క్లబ్ సభ్యులు,పెద్దపల్లి నియోజకవర్గం ప్రెస్ క్లబ్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సన్నాహక సమావేశం

### -మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**టీ మీడియా, ఏప్రిల్ 10, వనపర్తి బ్యూరో :** గుత్తేదారుల కోసం కాంగ్రెస్ నాయకులు 1800 కోట్లతో ఏదుల రిజర్వాయర్ నుండి నల్లగొండకు నీళ్ళ తరలింపు. గుత్తేదారుల కోసమే రైతులను నష్టపరుస్తూ గొల్లపల్లి రిజర్వాయర్ ప్రతిపాదన. కల్వకుర్తి,పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుల అనుసంధానంతో కరువు పారద్రోలినాము. ఉమ్మడి జిల్లా ప్రయోజనాలు కాపాడలేని మంత్రి జిల్లా శాసన సభ్యులు బాధ్యత వహించాలి. ఏదుల మండల రజతోత్సవ సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి. బి.ఆర్.ఎస్ పార్టీ రజతోత్సవ సన్నాహక సమావేశం ఎదుల మండల కేంద్రంలో కార్యకర్తల కోలాహలం, మహిళల స్వాగతాలతో ఘనంగా జరిగింది. సమావేశములో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూఉ కేవలం కమీషన్ల కోసం ఏదుల రిజర్వాయర్ నుండి రైతుల భూములకు నష్టం కలిగిస్తూ ప్రజాధనం దుర్వినియోగం చేస్తూ 1800కోట్లతో ప్రతిపాదనలు రూపొందించడం దుర్మార్గమైన చర్య అని ప్రజలు తిరగబడి ఈ ప్రతిపాదనకు అడ్డాం పడాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థలలో బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రస్థానం భావితరాలకు స్ఫూర్తి కలిగించాలని బి.ఆర్.ఎస్ రజతోత్సవ సభ ఏర్పాటు చేయడం జరిగిందని కాబట్టి ప్రజలు తమ ఇంటి పండుగగా బావించి భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు . ఈ సమావేశములో నాగం.తిరుపతి రెడ్డి ,జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,దొడ్ల. రాములు,మాజీ సర్పంచులు ఇందిర,లాసింగ్,నరసింహ రెడ్డి,రమేష్ నాయకులు శివ లక్ష్మణ్,శంకర్ రెడ్డి,తిరుపతి రెడ్డి, హుసేన్, బుచ్చి రెడ్డి, సుల్తాన్,హనుమంతు యాదవ్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, సునీల్,కృపాకర్ రెడ్డి, బంకల.స్వామి, ఉషణ్ణ యాదవ్,విష్ణు పాల్గొన్నారు.



## విగ్రహ ప్రతిష్ట కోసం విరాళం అందజేసిన ఎమ్మెల్యే

**టీ మీడియా, ఏప్రిల్ 19, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణం పాత బజార్ 4వ వార్డులో శ్రీశ్రీశ్రీ దక్షిణ కాళికాంబ సమేత కమఠేశ్వర స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్టకు 3,50,000/- రూపాయలు విరాళం అందజేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకువనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మాజీ కౌన్సిలర్ బి వెంకటేశ్వర్లు, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరు కలిసి కాళికాంబ దేవాలయ కమిటీ సభ్యులకు 3,50,000/- రూపాయలు కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. శ్రీశ్రీశ్రీ దక్షిణ కాళికాంబ సమేత కమఠేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు భక్తులు వార్డు ప్రజలు అందరు కలిసి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి ప్రత్యేకంగా హృదయపూర్వక కృతజ్ఞతలు అభినందనలు తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ శరవంద ,రవి యాదవ్ ,ఎల్ఐసి కృష్ణ , కృష్ణ బాబు ,టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, మాజీ కౌన్సిలర్ చుక్క రాజు ,ఆర్ బి రవి సాగర్, రఘు యాదవ్, ధర్మేంద్ర, నరేందర్ ,ఈశ్వర్ గౌడ్, కిరణ్ కుమార్ ,భాస్కర్, మోహన్ రాజ్ ,శేఖర్ రెడ్డి, గుణగంటి తిరుపతయ్య గుడి కమిటీ సభ్యులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారానే అభివృద్ధి

**టీ మీడియా, ఏప్రిల్ 10, మదనాపురం:** దేవరకద్ర నియోజకవర్గం మదనాపురం మండల కేంద్రంలో ఎంపీ శ్రీమతి డికె అరుణమ్మ నిదుల నుండి సిసి రోడ్డు నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పనులు ప్రారంభించిన దేవరకద్ర నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి. కొండ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా ఆపడంతో గ్రామాలకు కేంద్ర నుండి వచ్చే నిధులన్నీ ఆగిపోయాయని అని అన్నారు. రేషన్ దుకాణంలో ఇచ్చే సన్న బియ్యానికి నిధులు కూడా కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూపాయి మాత్రమే ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి బొమ్మ వేసుకుని సరఫరా చేస్తున్నారని ప్రజలకు తెలియజేశారు. గ్రామాలకు ప్రధాన మంత్రి ఇచ్చే ఇళ్ళు, ఇళ్లకు మరుగుదొడ్లు సీసీ రోడ్లు అన్ని కేంద్రం నిదుల నుండే నిర్మిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో మదనాపురం మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి,బాబు గౌడ్,కృష్ణ,శ్రీనివాస్, సంజీవ, కురుమన్న,వడ్డే రాజు,బిరాన్,రమేష్,యాదగిరి, కొండన్న,బలవర్ధన్, నితిన్ కుమార్ పరశు రాం,పాపన్న వెంకటేష్,ప్రకాష్, రేణు కుమార్ బిజెపి కార్యకర్తలు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణాలను సందర్శించిన బీజేపీ నాయకులు




**టీ మీడియా,ఏప్రిల్ 10, గోదావరిఖని :** భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ కార్పొరేటర్ పిడుగు కృష్ణ ముదిరాజ్ గాఆద్వర్యంలో గురువారం రామగుండం కార్పొరేషన్ శ్రీరాంనగర్ 10 డివిజన్ రేషన్ షాప్ దుకాణాలను సందర్శించడం జరిగింది. వారు మాట్లాడుతూ...ప్రతి నిరుపేద కుటుంబంలోనీ ఒక్కొక్కరికి ఉచితంగా ఐదు కిలోల సన్నబియ్యాన్ని కేంద్ర ప్రభుత్వంలోని నరేంద్ర మోడీ అందజేస్తుండగా,రాష్ట్ర ప్రభుత్వం ఐదు కిలోలకి ఒక్క కిలో బియ్యాన్ని కలిపి మొత్తం రాష్ట్రం ప్రభుత్వమే అందజేస్తున్నట్టు అబద్ధపు ప్రచారానికి తెరలేపింది. దీన్ని తిప్పి కొట్టడానికి ప్రతీ బిజెపి కార్యకర్తలు కంకణ బద్దులై రేషన్ షాపుల ముందు మోడీ చిత్రపటాన్ని ఉంచాలని డీలర్లను డిమాండ్ చేస్తున్నాం. రేషన్ షాప్ సందర్శించిన వారిలో బీజేపీ పార్టీ పెద్దపల్లి జిల్లా మాజీ కార్యదర్శి జక్కుల నరహరి,బిజెపి రాష్ట్ర నాయకులు గోగుల రవీందర్ రెడ్డి,దళిత మోర్చా జిల్లా మాజీ కోశాధికారి పంగ రవి,మాజీ ప్రధాన కార్యదర్శి బుంగ మహేష్,జనగామ మండల కన్వీనర్ మామిడి వీరేశం,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హైదరాబాద్ వాసులకు బ్యాంకు లోన్లు నిలిపివేత

## పంట రుణం ఇస్తే క్షేత్ర స్థాయిలో తనిఖీలు

**టి మీడియా ఏప్రిల్ 10,హైదరాబాద్ బ్యూరో :** వ్యవసాయం కోసం అంటూ బంగారం తాకట్టు పెట్టి తీసుకునే రుణాలను కేవలం పంట సాగు చేసే భూమి ఉన్న ప్రాంతంలోని బ్యాంకులే ఇవ్వాలని ఇటీవల ఆర్బీఐ స్పష్టం చేసింది. ఒకవేళ భూమి ఒకచోట ఉండి, రైతు మరో ప్రదేశంలో నివసిస్తున్న సందర్భంలో ఆ నివాస ప్రాంతంలోని బ్యాంకు బంగారం తాకట్టు పెట్టుకొని రుణం ఇస్తే ఆ మొత్తాన్ని ఆ భూమిలో, ఆ పంట సాగుకే వినియోగించినట్లు రైతు రుజువులు చూపించాలి. క్షేత్రస్థాయికి వెళ్లి బ్యాంకు అధికారులూ పరిశీలించాలి. వివరాలను ఆ భూమి ఉన్న సమీప బ్రాంచికి పంపించి అక్కడి సిబ్బందితో తనిఖీ చేయించాలని ఆదేశించింది. బ్యాంకులకు తనిఖీ వ్యవస్థ అంత పటిష్ఠంగా లేనందున గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతంలోని వారికి ఈ రుణాలను నిలిపేశారు. బ్యాంకు అధికార వర్గాలు ఈ విషయం తెలిపాయి.



**ఈ రుణం తీస్తే రాయితీ వస్తుందని**

పంట సాగు పేరుతో వడ్డీ రాయితీని పొందడానికి నగరాల్లో ఎక్కువ మంది ఈ రుణాలను తీసుకుంటున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బ్యాంకులో బంగారం తాగట్టు పెట్టుకుని రూ.100 రుణంపై సంవత్సరానికి 9 శాతం వడ్డీని వసూలు చేస్తుండగా వ్యవసాయం పేరుతో తీసుకుంటే అందులో 0.25 శాతం రాయితీ లభిస్తుంది. పైగా వ్యవసాయం పేరుతో తీసుకుంటే బంగారం విలువలో 85 శాతం సొమ్మును రుణంగా ఇస్తున్నారు. వ్యవసాయేతర అవసరం కోసం అని బంగారం తాకట్టు పెడితే కొన్ని బ్యాంకులు 65 శాతం సొమ్మే ఇస్తున్నాయి.గ్రేటర్ హైదరాబాద్ నగరంలో వాస్తవాలను పరిశీలించకుండా బ్యాంకులు వ్యవసాయం కోసమని బంగారం తాకట్టు రుణాలు ఇస్తున్నందున ఆ సొమ్ము ఇతర అవసరాలకు వాడుతున్నారని ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ పరిస్థితులు ఇలా ఉండగా ఆర్బీఐ నుంచి అందిన ఆదేశాలతో ఇక్కడ బ్యాంకులు ఈ రుణాలను నిలిపివేశాయి.

**పంట రుణం తీసుకుని**

బంగారం తాకట్టు పెట్టి తీసుకునే రుణాన్ని కచ్చితంగా ఏడాదిలోగా తిరిగి చెల్లించాలనే నిబంధనను అన్ని బ్యాంకులు అమలు చేస్తున్నాయి. వడ్డీ మాత్రమే కడితే కుదరదని, అసలు కూడా కట్టేసి మొత్తం రుణ ఖాతాను మూసివేయాలని స్పష్టం చేస్తున్నాయి. అవసరమైతే మళ్లీ తాకట్టు పెట్టి కొత్త రుణం తీసుకోవాలని చెబుతున్నాయి. భూముల యజమానులు బంగారం తాకట్టు పెట్టి వ్యవసాయం పేరుతో రుణం తీసుకుంటే దానిని 'పంటరుణం' అనే పద్దు కిందనే బ్యాంకులు చూపుతున్నాయి. ప్రభుత్వం రుణమాఫీ అమలు సమయంలో ఈ విషయాన్ని పరిశీలించి బంగారం తాకట్టు రుణాలను ప్రత్యేకంగా చూపాలని సూచించినట్లు తెలుస్తోంది.

**తనిఖీల్లో గుర్తించిన అధికారులు**


హైదరాబాద్ ఎల్బీనగర్ ప్రాంతంలో ఒక బ్యాంకు శాఖలో బంగారం తాకట్టు పెట్టుకుని గత రెండేళ్లలో వ్యవసాయం కోసం అంటూ ఏకంగా రూ.5 కోట్లకు పైగా రుణాలిచ్చారు. వ్యవసాయ రుణాలకిచ్చే రాయితీ వాటికి వర్తింపజేశారు. వాస్తవానికి ఎవరూ ఆ సొమ్మును పంటల సాగుకు వాడుకోలేదని తేలింది. రియల్ఎస్టేట్ వ్యాపారాలకు, ఇతర వ్యక్తిగత అవసరాలకు వినియోగించుకున్నట్లు తదుపరి తనిఖీల్లో బ్యాంకు అధికారులు గుర్తించారు



## నకిలీ పత్తి విత్తనాల పట్టివేత..

### - దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**టీ మీడియా ,ఏప్రిల్, 10 నర్వ :** నారాయణపేట జిల్లా నర్వ మండలం పరిధిలోని లంకల గ్రామ శివారులో గురువారం, రెండు క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను, నర్వ ఎస్సై కురుమయ్య, ఏవో అఖిలారెడ్డిలు, పట్టుకున్నారు, ఈ సందర్భంగా ఎస్సై కురుమయ్య మాట్లాడుతూ, సమాచారం వచ్చిన వెంటనే హుటాహుటిన వెళ్లి దాడులు నిర్వహించగా గ్రామ శివారులోని కురువ బస్వరాజ్ అనే రైతు పొలం వద్ద షెడ్డులో, ఐదు సంచులకు ఈ నకిలీ పత్తి విత్తనాలు దొరికాయని తెలిపారు. ఈ విషయాన్ని ఏవో కు తెలుపగా ఏవో అఖిల రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని ఆ సంచుల్లోని పత్తి విత్తనాల ప్యాకెట్లను పరిశీలించగా అవి ఎలాంటి అనుమతి లేని నకిలీ విత్తనాలుగా గుర్తించినట్లు ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందచేసిన

### ౹కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్

**టీ మీడియా, ఏప్రిల్ 10, వనపర్తి బ్యూరో:** రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి ఆదేశాల మేరకు వనపర్తి పట్టణం 7వ వార్డుకు భాగ్యలక్ష్మి చెందిన అనారోగ్యం కారణంగా ఆసుపత్రి కి అయిన ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిదికి దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కును భాగ్యలక్ష్మి కి అందచేసిన వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్ అందచేయడం జరిగింది.ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా కాంగ్రెస్ పార్టీ ఎంతో మంది పేద ప్రజలకు అండగా నిలుస్తుంది అని తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో గడ్డం వినోద్, రామరాజు, బాలు పాల్గొన్నారు.



## రజతోత్సవ సన్నాహక సమావేశం

**టీ మీడియా, ఏప్రిల్ 10, వనపర్తి బ్యూరో:** బరసా జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ తిరుమల యూత్ ఆధ్వర్యములో రజతోత్సవ సన్నాహక సమావేశం.27ఏప్రిల్ వరంగల్ నందు కె.సి.ఆర్ ఆధ్వర్యములో నిర్వహించ తలపెట్టిన రజతోత్సవ సభకు తరలివస్తామని తిరుమల యూత్ (7వార్డ్) యువకులు తెలిపారు.ఈ సమావేశములో పాల్గొన్న అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మీడియా కన్వీనర్ నందిమల్ల. అశోక్,మాజీ కౌన్సిలర్ కంచె.రవి మాట్లాడుతూ నియోజకవర్గంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి రోడ్ల విస్తరణ, చేరువుల మరమ్మత్తు మెడికల్ కాలేజ్, జె.ఎన్.టి.యు కాలేజ్, అగ్రికల్చర్ కాలేజ్,లక్ష ఎకరాలకు సాగు నీళ్ళు అందించి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి ఆగిపోయి,సంక్షేమ పథకాల కోతతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అందుకే ప్రభుత్వ మెడలు వంచి హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రజతోత్సవ సభ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కె.సి.ఆర్ హయాంలో తెలంగాణ సుభిక్షంగా అభివృద్ధిలో అగ్రభాగాన ఉన్నదని అటువంటి తెలంగాణను కాంగ్రెస్ అధోగతి పాలుజేసిందని అందుకే ప్రజలంతా సంయాత్తం అయి ఈ ప్రభుత్వంపై పోరాడాలని పిలుపునిచ్చారు. కాబట్టి 27న జరగబోయే సభకు తరలిరావాలని నిర్ణయం తీసుకున్న తిరుమల యూత్ అభినందనీయులని అన్నారు.



## కోట్లు విలువ చేసే భూముల

# కబ్జా కోరులు కన్ను..?

**టి మీడియా ఏప్రిల్ 10,విజయనగరం :** విజయనగరం జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయంనకు కూత వేటు దూరంలో కె ఎల్ పురం ఉంది.ఇప్పుడిపుడే కె ఎల్ పురం విస్తరిస్తున్నది. కలెక్టరేట్ కి దగ్గర ఉండటంతో మధ్యతరగతి ప్రభుత్వ ఉద్యోగులు కె ఎల్ పురం ప్రాంతంలో భూములు కొనుగోలు చేసుకొని ఇళ్ల కట్టుకొని నివాసాలు ఉంటున్నారు. నేడు కె ఎల్ పురం రెవెన్యూ కాలనీ పెద్ద వార్డుగా తయారు అయింది.దీంతో ఈ ప్రాంతంలో అపార్ట్మెంట్లు, పెద్ద పెద్ద గృహాలు నిర్మాణాలు జరుగుతున్నాయి. దీంతో ఇక్కడ భూమి విలువ కూడా బాగా పెరిగింది. సుమారుగా గజం భూమి 20 వేలు నుంచి 30 వేలు వరకు ధర పలుకుతుంది. దీంతో కబ్జా దార్ల కన్ను ఆ భూములపై పడింది. సర్వే నెంబర్ 165 లో 45 లో27 సెంట్లు భూమి కబ్జా చేసి ఏకంగా పునాదులు వేసిన ఘటన బయటకు వచ్చింది. దీంతో కె ఎల్ పురం యువత గురువారం నాడు కబ్జా చేసిన భూమి వద్దకు వెళ్లి ప్రభుత్వ భూమిని కాపాడాలని నిరసన తెలిపారు. అదే ప్రాంతం లో ఓ ప్రైవేటు లే అవుట్ ఉంది. అక్కడ భూమి ఇళ్లకోసం కొనుగోలు చేసుకొని పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిని కూడా కబ్జా చేస్తున్నారు. ఏకంగా సర్వే నెంబర్ 165లో 45 లో ఉన్న 27 సెంట్లు భూమి పై పునాదులు వేసి కబ్జా చేసిన విషయాన్ని స్థానికులు గురువారం గుర్తించి అదే ప్రాంతంలో నిరసన తెలిపారు. వెంటనే ప్రభుత్వ భూమి ఎంత ఉందో సర్వే చేసి కాపాడుకోకపోతే కోట్లాది రూపాయలు విలువ చేసే భూమి కబ్జా కు గురి కావడం ఖాయమని రెవెన్యూ,నగర పాలక సంస్థ అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతున్నారు.

## పోషణ పక్వాడ కార్యక్రమం

**టీ మీడియా,ఏప్రిల్ 10,చిన్నంబావి:**చిన్నంబావి మండలం పెద్దమరూర్ గ్రామంలో పోషణ పక్వాడ కార్యక్రమం అంగన్వాడి కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం మార్చ్ 8 నుండి మార్చ్ 22 వరకు నిర్వహించడం జరుగుతుంది. బాలింతలు, గర్భవతులు, రక్తహీనత లేకుండా పోషకాలు గల ఆహారం ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పాలు, చిరుధాన్యాలు, తృణధాన్యాలు తీసుకోవాలని, రక్తహీనత ఎక్కువగా కౌమార దశలో ఉన్న పిల్లలు గర్భవతులు, బాలింతలు, పిల్లలో ఎక్కువగా ఉంటుంది కాబట్టి వీరు ఎక్కువగా ఆహారం తీసుకోవాలని, ఆహారంతో పాటు పరిశుభ్రత పాటించాలని ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆసియా, అంగన్వాడీ కార్యకర్తలు బి గోవిందమ్మ, యస్ గోవిందమ్మ, అరుణ, ప్రాథమిక పాఠశాల ,ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు, గర్భవతులు, బాలింతలు, ఆశ, కిషోరబాలికలు పాల్గొన్నారు., యస్ గోవిందమ్మ, అరుణ, ప్రాథమిక పాఠశాల ,ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు, గర్భవతులు, బాలింతలు, ఆశ, కిషోరబాలికలు పాల్గొన్నారు.



## కార్మికులు కుటుంబ భద్రత పై దృష్టి పెట్టాలి.

### -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**టీ మీడియా,ఏప్రిల్ 10, ఖమ్మం :**టూ వీలర్స్ మెకానిక్ ల సమస్యలను తెలుసుకుందుకు గురువారం నేరుగా బీకే బజార్ లోని షాపులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. మెకానిక్ యూనియన్ సభ్యులతో కలెక్టర్ మాట్లాడారు. కాల్వొడ్డు లోని తీగల వంతెన నిర్మాణంతో కొన్ని టూ వీలర్ మెకానిక్ షాపులు పోతున్నాయని ప్రత్యామ్నాయంగా వారికి అక్కడే ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణం లో నిరుపయోగంగా ఉన్న షాపులను కేటాయించాలని కోరారు. షాపు అభివృద్ధి కోసం బ్యాంకులు లోన్ ఇవ్వడం లేదని వారు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మీరు వృతి పనిలో శ్రమ చేస్తున్నందన మీతోపాటు కుటుంబాల భద్రతకు భీమా కల్పించుకోవాలని సూచించారు. రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులు నమోదు చేసుకోవాలని అర్హత కలిగి వారికి లోన్ అందేలాగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. మెకానిక్ ల భద్రత, కుటుంబ సంక్షేమం కొరకు ప్రత్యేక యోచన చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. కలెక్టర్ పిల్లల చదువులు, కుటుంబ పరిస్థితిపై ఆరా తీశారు.ఈ సందర్భంగా ఖమ్మం టూ వీలర్స్ మెకానిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి. కొండల్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ అన్వర్, ప్రధాన కార్యదర్శి ఎల్. మురళి తదితరులు ఉన్నారు.






## డిపిడిపిలోని సెక్షన్ 44(3) సమాచార హక్కు చట్టం నిర్వీర్యం

**టి మీడియా ఏప్రిల్ 10,న్యూఢిల్లీ :** డిజిటల్ వ్యక్తిగత సమాచార భద్రతా చట్టం (డిపిడిపి)లోని సెక్షన్ 44(3)తో సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ)ని నిర్వీర్యం చేస్తోందని ప్రతిపక్షాల కూటమి ఇండియా బ్లాక్ మండిపడింది. ఈ సెక్షన్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసింది. ఈ అంశంపై ఇండియా బ్లాక్ గురువారం న్యూఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత గౌరవ్‌గొగోయ్ మాట్లాడుతూ.. 2005నాటి ఆర్‌టిఐ చట్టంలోని సెక్షన్ (8) స్థానంలో సెక్షన్ 44(3)ని ప్రవేశపెట్టాలని కేంద్రం యోచిస్తోందని అన్నారు. ఈ సెక్షన్‌ను పౌర హక్కుల కార్యకర్తలు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీతో సహా ఇండియా కూటమిలోని పార్టీలకు చెందిన 120 మందికి పైగా ఎంపిలు ఈ సెక్షన్ రద్దు కోరుతూ ఉమ్మడి మెమోరాండంపై సంతకం చేశారని అన్నారు. ఈ మెమోరాండంను సమాచార మరియు సాంకేతిక మంత్రి అశ్విని వైష్ణవ్‌కు సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జాన్ బ్రిట్టాస్ (సిపిఐ(ఎం)), ఎంఎం.అబ్దుల్లా (డిఎంకె), ప్రియాంక చతుర్వేది (శివసేన యుటిబి), జావేద్ అలీఖాన్ (ఎస్‌పి), నావల్ కిషోర్ (ఆర్‌జెడి)లు పాల్గొన్నారు.వ్యక్తిగత సమాచారం బహిర్గతం కావడం వలన ఏదైనా ప్రజా కార్యకలాపాలు లేదా ప్రయోజనం లేదా గోప్యతపై దాడికి దారితీస్తే ఆ సమాచారాన్ని నిలిపివేసేందుకు ఆర్‌టిఐలోని సెక్షన్ (8)1 (%ఎ%) సహకరిస్తుంది. అయితే ఈ పరిమితి ఒక నిబంధనలకు లోబడి ఉంది. కేంద్ర ప్రభుత్వ సమాచార అధికారి రాష్ట్ర ప్రభుత్వ సమాచార అధికారి లేదా అప్పీలేట్ అధికారి సమాచారాన్ని బహిర్గతం చేయడం వలన విస్తృత ప్రజా ప్రయోజనం ఉంటుందని నిర్ధారించినట్లయితే, ఆ సమాచాన్ని అందుబాటులో ఉంచవచ్చు. అయితే డిపిడిపి చట్టంలోని సెక్షన్ 44(3) సెక్షన్ (8)1 (%ఎ%)ని సవరిస్తుంది. ఇది ప్రభుత్వ సంస్థలు, ప్రజాప్రయోజనాలు లేదా మరే ఇతర మినహాయింపులను పరిగణనలోకి తీసుకోకుండా వ్యక్తిగత సమాచారాన్ని డేటాను బహిర్గతం చేయకుండా దాచేందుకు అనుమతిస్తుంది.



## మృతుల కుటుంబానికి ఆర్థిక సాయం

**టీ మీడియా, ఏప్రిల్ 10, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణంలో ఇందిరా కాలనీ 5 వ వార్డుకు చెందిన కురడి సింగోటి గురువారం మరణించడం జరిగింది. స్థానిక నాయకులు శ్రీను, ఈరపోగు శ్రీనివాసులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. మరణించిన కోరడి సింగోటి కుటుంబానికి వార్డుకు చెందిన ఈరపోగు శ్రీనివాసులు 2000 /- రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ బి వెంకటేశ్వర్లు, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, గంధం బాలు, గొర్ల అనిల్ కుమార్,ఇంద్ర నాగన్న, సూరి, జాహింగిర్, విశ్వంబాబు, గజ్జల రాజు అందరు కలిసి మరణించిన కోరడి సింగోటీ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది. అదే విధంగా వనపర్తి పట్టణంలో పాత బజార్ 17 వ వార్డుకు చెందిన ఎశమేని రాములు మరణించడం జరిగింది. అందరు కలిసి మరణించిన ఎశమేని రాముడు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.

## బ్రోకర్‌కు రూ. 170 కోట్ల లంచం

### మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

**టీ మీడియా,ఏప్రిల్ 10, హైదరాబాద్ :** గతంలో హెచ్‌సీయూ భూములపై అప్పు ఇప్పించిన బ్రోకర్‌కు రూ. 170 కోట్ల లంచం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. తాజ్‌కృష్ణ హోటల్‌లో సెంట్రల్ ఎన్విరాన్‌మెంట్ అడ్వైజర్ కమిటీకి కంచ గచ్చిబౌలి భూములపై ఫిర్యాదును ఇచ్చిన అనంతరం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు2024 నవంబర్ 22న నాడు హెచ్‌సీయూ భూమిని తాకట్టు పెట్టి 10 వేల కోట్లు అప్పు తీసుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. ఇంకా దుర్మార్గం ఏంటంటే.. ఈ అప్పు ఇప్పించడానికి బ్రోకర్‌గా వ్యవహరించిన వ్యక్తికి రూ. 169 కోట్ల 83 లక్షల అంటే సుమారుగా 170 కోట్లు బ్రోకర్ ఫీజు ఇప్పించారు. నేనేదో ఉట్టిగా చెప్పడం లేదు. నేను అసెంబ్లీలో వేసిన ప్రశ్నకు.. రాతపూర్వకంగా ప్రభుత్వం నుంచి వచ్చిన సమాధానం ఇది అని హరీశ్‌రావు పేర్కొన్నారు.ఇప్పుడు ఆ భూమిని తెగనమ్మి ఇంకో 40 వేల కోట్లు తేవాలని ప్రయత్నం చేస్తుండు. నియమ నిబంధల్ని ఉల్లంఘిస్తుంది రాష్ట్ర ప్రభుత్వం. ఎలాంటి చర్యలు, పనులు చేపట్టొద్దని సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చిన తర్వాత కూడా ఇది టీజీఐఐసీకి చెందినవే అని బోర్డులు పెట్టారు. ఇది సర్వోన్నత న్యాయస్థానం ఉత్తర్వులను ఉల్లంఘించడమే అవుతుంది. సీఎం రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టు అంటే కూడా భయం లేకుండా పోతున్నది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.బీఆర్ఎస్ హయాంలో కొత్త సెక్రటేరియెట్‌ను కట్టాలని నిర్ణయం తీసుకుంటే, పదో ఇరవయ్యో చెట్లను నరుకుతున్నారని గ్రీన్ ట్రిబ్యునల్లో ఫిర్యాదు చేశారు రేవంత్ రెడ్డి. హైకోర్టు, సుప్రీంకోర్టులో కూడా కేసు వేశారు. ఇవాళ మీరేం చేస్తున్నారు రేవంత్ రెడ్డి గారూ? వందల ఎకరాల్లో లక్షల కొద్దీ చెట్లు కొడుతున్న సీఎం గారిపై, సీఎస్ గారిపై, పోలీసు అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలి. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు ప్రశ్నించిన పాపానికి వారిని జైళ్లో పెట్టారు, పది రోజులుగా వాళ్లు జైల్లో ఉన్నారు. దీనికి బాధ్యత హోం మంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డిదే. వాళ్లను విడుదల చేయమని ఉప ముఖ్యమంత్రి చెబుతారు ఎందుకో మరి? ప్రభుత్వం చేయాల్సిన పనిని విద్యార్థులు చేస్తే అరెస్టు చేసి, జైల్లో పెడతారా? ప్రభుత్వం అన్ని చట్టాలనూ ఉల్లంఘిస్తున్నది. ఈ విషయాలన్నింటినీ మేం కమిటీకి నివేదించాం అని హరీశ్‌రావు తెలిపారు.డీజీపీ గారూ%ె% సీఎం గారిపై ఏ పోస్టు పెట్టినా వారిని జైల్లో పెడుతున్నారే.. మరి ఇవాళ వేలాది చెట్లు నరికినా, జింకలను చంపినా ఎందుకు కనిపించడం లేదు. జీవ విధ్వంసం మీ కళ్లకు కనిపంచడం లేదా.. ఎందుకు కేసులు పెట్టరు? నేరం చేస్తుంటే చూస్తూ ఊరుకున్న ప్రతివారూ నేరస్తులే. అందరూ కలిసే నేరం చేశారు అని హరీశ్‌రావు మండిపడ్డారు.




ఆ భూములు హెచ్‌సీయూకే చెందాలని మేం కమిటీకి విన్నవించడం జరిగింది. మేం కొట్టిన వాటిలో కేవలం సుబాబుల్ చెట్లు మాత్రమే ఉన్నాయని అటవీ అధికారులు చెబుతున్నారు. సుబాబులే కాదు.. సుగంధ పరిమళాలిచ్చే శాండల్ వుడ్ చెట్లు కూడా ఉన్నాయి. అనేక ఔషధ మొక్కలున్నాయి. ఈ భూముల్లో చెరువు కూడా ఉన్నది. హెచ్‌సీయూ భూముల్లో చెట్ల నరికివేతతో ఏడు చట్టాలను సీఎం రేవంత్ దుర్వినియోగం చేశారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.